క్లుప్తంగా

ప్రభుత్వ పుస్తకాల పంపిణీ కేంద్రం పరిశీలన


ప్రభుత్వ పుస్తక పంపిణీ కేంద్రాన్ని పరిశీలించిన ప్రత్యేక అధికారి విజయలక్ష్మి

పెదపాడు: పాఠశాల తెరిచేనాటికే ప్రభుత్వ పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేయాలని పెదపాడు మండల ప్రత్యేక అధికారి, డీపీఓ విజయ లక్ష్మి తెలిపారు. పెదపాడులోని అగస్టీన్ పాఠశాలలో ప్రభుత్వ పుస్తక కేంద్రాన్ని పాఠ్య పుస్తకాలను, నోట్ పుస్తకాలను, యూనిఫామ్‌ను శుక్రవారం పరిశీలించారు. పాఠశాలలు తెరచిన రోజు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పుస్తకాలను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జీ విజయ్‌కుమార్‌రాజు, పెదపాడు ఎంపీఈఓ సబ్బితి నర్సింహమూర్తి, డీపీఓ విజయలక్ష్మి సమగ్ర శిక్ష సెక్టోరియల్ ఆఫీసర్ రవీంద్ర సబియా సుల్తాన్ రాధాకృష్ణ, ఏపీఎం దాసరి సుమలత ఈఓ వినోద్‌కుమార్, వీఆర్వో నటరాజ్ పాల్గొన్నారు.

క్షయ రహిత సమాజ స్థాపనకు సమష్టి కృషి


భీమడోలులో రోగులకు ఫుడ్ బాస్కెట్లను అందిస్తున్న వైద్యులు సునీత, రవిపాల్

భీమడోలు: క్షయ రహిత సమాజ స్థాపనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని భీమడోలు సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ సునీత అన్నారు. టీబీ ముక్తి భారత్ అభియాన్‌లో భాగంగా శుక్రవారం దత్తత తీసుకున్న టీబీ రోగులకు దాత ఉన్నమట్ల సత్యనారాయణ ఆర్థిక సాయంతో వారికి ఫుడ్ బాస్కెట్లు అందించారు. ఒకొక్కరికి బియ్యంతో పాటు నిత్యావసర సరుకులను ఉచితంగా అందించారు. దాత ఉన్నమట్ల సత్యనారాయణ సేవా దృక్పథాన్ని వైద్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు వి.రవిపాల్, ఆల్బర్ట్, రష్మీ, టీబీ సూపర్ వైజర్ తోట మనోజ్‌కుమార్, సిబ్బంది పరమేశ్వరరావు, సింహాద్రి పాల్గొన్నారు.

సెరీకల్చర్ షెడ్ల నిర్మాణం


రామారావుగూడెంలో నూతనంగా నిర్మిస్తున్న షెడ్డు

దెందులూరు: దెందులూరు మండలానికి 8 సెరీకల్చర్ సాగు షెడ్లు మంజూరయ్యాయని ఆ శాఖ దెందులూరు మండల టెక్నికల్ అసిస్టెంట్ రత్తయ్య అన్నారు. శుక్రవారం రామారావుగూడెంలో నూతనంగా నిర్మిస్తున్న షెడ్డును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సెరికల్చర్ సాగుకు రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఆర్థికాభివృద్ధి, మెరుగైన జీవన విధానం పెంపొందించేందుకు గతంలో ఎన్నడూ లేని విధంగా నూరు శాతం సబ్సిడీ మంజూరు చేస్తోందన్నారు.షెడ్డుకు రూ. 3.60 లక్షలు, బడ్డీలకు రూ. 41 వేలు, వరండాకు రూ.30 వేలు, ప్లాంటేషన్‌కు రూ.20 వేలు ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. ఉపాధి నుంచి రూ. 3 లక్షలు మంజూరు చేస్తారన్నారు. ఆసక్తి గల రైతులు సెరీకల్చర్ సాగువైపు దృష్టి సారించాలని టెక్నికల్ అసిస్టెంట్ రత్తయ్య తెలిపారు.

ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ

ఉంగుటూరు: లక్ష్మీనారాయణ ఫౌండేషన్ ప్రతినిధులు మెబైల్ పద్ధతిలో ఉపాధి కూలీలలకు మజ్జిగ పంపిణీ చేశారు. శుక్రవారం ఉంగుటూరులో పనులు నిర్వహిస్తున్న ఉపాధి కూలీలకు, బాదంపూడి, నాచుగుంట, బాదంపూడి, యర్రమళ్లలోని పాదచారులకు మజ్జిగ పంపిణీ చేశారు.

గణనీయంగా పెరిగిన విద్యుత్ వినియోగం

- ముమ్మరంగా ఏసీల వినియోగం
- సాంకేతిక సమస్యలతో సరఫరాకు అంతరాయం
- అధికారుల కృషితో చక్కబడ్డ పరిస్థితి


పెదవేగి విద్యుత్ సెక్షన్

పెదవేగి : వేసవి సీజన్‌లో విద్యుత్ వాడకం గణనీయంగా పెరిగింది. వేసవికి ముందున్న వినియోగం కన్నా ఈ సీజన్‌లో రెండు మెగావాట్ల విద్యుత్ వాడకం పెరిగింది. జూన్ రెండవ వారం వరకు ఇదే పరిస్థితి కొనసాగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఏసీల వినియోగం పెరగడంతో పది రోజులపాటు తీవ్రమైన సాంకేతిక సమస్యలు ఏర్పడ్డాయి. దీంతో వేసవి ప్రారంభంలో తరచూ విద్యుత్ సరఫరా నిలిచిపోవడం, ట్రిప్ కావడంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సవాళ్లను అధిగమించిన అధికారులు గత కొద్ది రోజుల నుంచి విద్యుత్‌ను సక్రమంగా అందిస్తున్నారు. ప్రతి మండల పరిధిలో కొన్ని గంటల పాటు విద్యుత్ కోత అమల్లో ఉంటుందని చెబుతున్నారు. కానీ పెదవేగి మండల పరిధిలో మాత్రం విద్యుత్ కోత లేకుండా చేయడంలో అధికారులు సఫలమయ్యామని చెబుతున్నారు.

రెండు సెక్షన్ కార్యాలయాల పరిధిలో వినియోగం ఇలా...

మండలంలో జానంపేట సెక్షన్ కార్యాలయ పరిధిలో 13, పెదవేగి సెక్షన్ కార్యాలయ పరిధిలో 17 పంచాయతీలు ఉన్నాయి. జానంపేట విద్యుత్ స్టేషన్ పరిధిలో సాధారణంగా 20 మెగావాట్ల విద్యుత్ వాడకం ఉండేది. ఏప్రిల్ 15 నుంచి ఆ వాడకం ఎనిమిది మెగావాట్లకు చేరింది. పెదవేగి స్టేషన్ పరిధిలో 30 మెగావాట్ల వాడకం ఉండగా ప్రస్తుతం ఆ వాడకం 35 మెగావాట్లకు చేరింది. తరచూ ఏర్పడుతున్న సాంకేతికపరమైన సమస్యలను అధిగమించేందుకు లైన్‌ను విడదీశారు. ఓవర్‌లోడ్ సమస్యను అధిగమించేందుకు ఫీడర్లను విభజించారు. ఇంటర్ లింక్ లైన్ల ద్వారా విభజన చేపట్టి సమస్యలను అధిగమించారు. కేబుల్, కండక్టర్లను మార్చడం ద్వారా సాంకేతికపరమైన సమస్యలను పరిష్కరించారు. లో ఓల్టేజ్‌ను అధిగమించేందుకు రెండు సెక్షన్ స్టేషన్ల పరిధిలో 650 సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్లు, 6000 త్రీఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశారు. దీంతో వినియోగదారులకు మెరుగైన విద్యుత్‌ను అందించగలుగుతున్నట్లు అధికారులు చెప్పారు.

సమస్యలను పరిష్కరించాం



వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పూర్తిగా పరిష్కరించాం. ఎక్కడా లోఓల్టేజ్ ఉన్నా పరిష్కరించేందుకు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశాం. సాంకేతికపరమైన సమస్యలను అధిగమించి వినియోగదారులకు మెరుగైన విద్యుత్‌ను అందిస్తున్నాం. వారి మన్ననలు అందుకుంటున్నాం.

– కె నాగేష్, విద్యుత్‌శాఖ ఏఈ పెదవేగి

నేడు నిడమర్రులో గడపగడపకు మన ప్రభుత్వం

నిడమర్రు: నిడమర్రులో శుక్రవారం నిర్వహించాల్సిన గడపగడపకు మన ప్రభుత్వం ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అమరావతి వెళ్లడంతో ఆ కార్యక్రమం శనివారం వాయిదా వేసినట్లు మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ తెలిపారు. 162వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం నిడమర్రులో శనివారం సాయంత్రం 4.30 గంటల నుంచి నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు పాల్గొని ఇంటింటికీ తిరిగి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిననాటి నుంచి జరిగిన అభివృద్ధి, అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి వైసీపీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సత్యకుమార్ కోరారు.

ఉపాధి కూలీల మస్తరు తనిఖీ

ఉంగుటూరు: ఉపాధికూలీలు మస్తరునను ఎ.గోకవరం సర్పంచి మిద్దే సత్యవతి శుక్రవారం పరిశీలించారు. ఎ.గోకవరంలో నిర్వహిస్తున్న ఉపాధి కూలీల పనులను, మస్తరు నమోదును ఆకస్మికంగా పరిశీలించారు. ఉపాధి మేట్లకు, కూలీలతో సర్పంచి మాట్లాడారు. కాసేపు వారితో కలిసి ఆమె పనిచేసి ఉత్సాహ పరిచారు.

దోమల కారణంగా వ్యాధుల వ్యాప్తి


గణపవరంలో మలేరియా వ్యతిరేక ప్రదర్శన నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది


యర్రమిల్లిపాడులో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

గణపవరం: పొడి వాతావరణంలో దోమలు వృద్ధి చెందవని, అందువల్ల ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పొడిగా ఉంచుకోవాలని గణపవరం పీహెచ్‌సీ వైద్యాధికారులు పులపర్తి సంతోష్, కిరణ్మయి అన్నారు. శుక్రవారం గణపవరం -3 సచివాలయ పరిధిలో మలేరియా మాసోత్సవాల సందర్భంగా మలేరియా రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోమల నిర్మూలన, పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం చేకూరుతుందని, వైరల్ జ్వరాలు దరిచేరకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అన్నారు. మలేరియా వ్యతిరేక మాసోత్సవం సందర్భంగా వైద్య సిబ్బంది ఆయా గ్రామాల్లో ప్రజలకు మలేరియా, టైఫాయిడ్, డెంగీ, అంటువ్యాధులపై అవగాహన కల్పిస్తారన్నారు. సీహెచ్‌వో జాలాది విల్సన్, ఆరోగ్య సహాయకులు యోహాన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నిల్వ నీటిలో దోమలు వృద్ధి

ఉంగుటూరు: నిల్వనీరు లేకుండాచేసి దోమలు లేకుండా చేయాలని చేబ్రోలు పీహెచ్‌సీ డాక్టరు వర్మ అన్నారు. శుక్రవారం యర్రమిల్లిపాడు, గొల్లగూడెంలో మలేరియా మాసోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. జూన్ 1నుంచి 30వ తేదీ వరకు మాసోత్సవాలు నిర్వహిస్తామని వెల్లడించారు. డా. శ్రావణకుమార్ రెడ్డి, మలేరియా సూపర్‌వైజర్ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాల అమలు


లక్ష్మీపురంలో ప్రజలకు ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

పెదవేగి : ఇచ్చిన ప్రతి మాట నెలబెట్టుకున్నాం. ఓటు వేసి గెలిపించాలంటూ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి ప్రజలను కోరారు. పెదవేగి మండలం లక్ష్మీపురంలో ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం కోలాహలంగా నిర్వహించారు. ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ముందుగా ర్యాలీగా లక్ష్మీపురం విచ్చేసిన ఎమ్మెల్యే దిబ్బగూడెం ప్రధాన కూడలిలో ఉన్న దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలో ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను, చేస్తున్న అభివృద్ధిని వివరించారు. అర్హత ఉండి పథకాలు అందని వారి వివరాలు సేకరించి వారికి న్యాయం చేయాలని సంబంధిత అధికారులకు, వలంటీర్లకు సచివాలయ సిబ్బందికి సూచించారు. రూ. 7 లక్షల ఎంపీపీ నిధులతో గ్రామంలో నిర్మించిన ముస్లిం సోదరుల శ్మశాన వాటిక ప్రహరీని ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, శిలఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన ప్రతీ మాట నిలబెట్టుకుని అమలు చేశామని, ప్రజలు కూడా ఓటు వేసి గెలిపించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. జానంపేట నుంచి ఏడవ మైలు వరకు రహదారి నిర్మించిన అనంతరం గ్రామానికి వస్తానని ఆయన చెప్పారు. గోపన్నపాలెం నుంచి బాదరాల రోడ్డు త్వరలో పూర్తి చేస్తానని ఎమ్మెల్యే తెలియజేశారు. ఇలాంటి సంక్షేమ పాలన ఇంత వరకు చూడలేదని ఎప్పటికీ జగన్ మోహన్ రెడ్డి తమ ముఖ్యమంత్రిగా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్, మాజీ ఏఎంసీ చైర్మన్ మేకా లక్ష్మణరావు, ఎంపీపీ తాతా రమ్యకుమార్, బీసీ నాయకులు ఘంటా ప్రసాదరావు, సొసైటీ అధ్యక్షులు పెనుమాక వెంకట సుబ్బారావు, ఎంపీటీసీ మేకా గంగాధరరావు, జిల్లా వ్యవసాయశాఖ సలహా మండలి సభ్యురాలు చోడిశెట్టి ప్రభావతి, మేకా వసంత్, చోడిశెట్టి వెంకటేశ్వరరావు, బెజవాడ వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ సొంగ సోమేశ్వరరావు, మాజీ ఉపసర్పంచ్ తాళం వెంకటేశ్వర రావు, సుబాని, మస్తాన్, కాసిం, మోతీ, జగదీష్, పరసా వరలక్ష్మీ, ఇతర గ్రామాల సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు

ఉత్సాహంగా వేసవి విజ్ఞాన తరగతులు


పెదవేగి గ్రంథాలయంలో చిన్నారులకు ఇంగ్లీష్ గ్రామర్ వివరిస్తున్న రిసోర్స్ పర్సన్


గ్రంథాలయంలో విద్యార్థులు పుస్తకం పఠనం

భీమడోలు: చిన్నారులు శిక్షణలో నేర్చుకున్న అంశాల్లో పట్టు సాధించేందుకు వాటిని తయారీ చేసి తమ ప్రతిభను చాటుతున్నారు. మండలంలోని భీమడోలు, పూళ్ల, గుండుగొలను శాఖా గ్రంథాలయాల్లో 26వ రోజైన శుక్రవారం ఉల్లాసభరిత వాతావరణంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. పూళ్ల, గుండుగొలను గ్రంథపాలకులు డీఎస్‌బీ అమర్‌నాథ్, జి.నాగమణి ఆధ్వర్యంలో చిన్నారులకు వివిధ అంశాలపై శిక్షణ అందించారు. కార్యక్రమాల్లో పెద్దలు, సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

నీతికథల ద్వారా విద్యార్థులు విలువలు నేర్చుకోవాలి

దెందులూరు: నీతికథల ద్వారా విద్యార్థులు విలువలు నేర్చుకోవచ్చని శుక్రవారం గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో పోతునూరు గ్రంథాలయంలో చిన్నారులకు వేసవి విజ్ఞాన ప్రత్యేక తరగతులు నిర్వహించారు.

వేసవి విజ్ఞాన శిబిరంలో 26వ రోజు

ఉంగుటూరు: ఉంగుటూరుశాఖా గ్రంథాలయంలో 26వ రోజు శుక్రవారం విద్యార్థులతో సంఘ సంస్కర్తల జీవిత చరిత్రలను దేశ నాయకుల చరిత్రలను చదివించారు. విద్యార్థులకు అర్థమయ్యేరీతిలో కథలు చెప్పారు. యువకుడు నాని తెలుగు రాష్ట్రాల విభజన వల్ల లాభనష్టాలు విద్యార్థులకు వివరించారు. అనంతరం చదరంగం నేర్పించారు. విద్యార్థులకు స్నాక్స్ పంచారు. గ్రంథపాలకుడు చిట్టూరి గంగాధరరావు పర్యవేక్షించారు.

పెదవేగి గ్రంథాలయంలో

పెదవేగి : వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులకు చక్కటి విజ్ఞానాన్ని అందిస్తున్నామని పెదవేగి గ్రంథపాలకుడు తోట అరుణ్‌కుమార్ చెప్పారు. పెదవేగి శాఖా గ్రంథాలయంలో శుక్రవారం రిసోర్స్ పర్సన్ వి లక్ష్మణరావు ఇంగ్లీష్ గ్రామర్‌ను విద్యార్థులకు నేర్పించారు. అనంతరం కథలు, కవితలు, చెప్పించడంతోపాటు క్యారమ్స్ ఆడించారు.

వేసవి శిబిరాలను వినియోగించుకోవాలి

నిడమర్రు: శాఖా గ్రంథాలయాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వేసవి శిబిరాలను విద్యార్థులు, వారి తల్లిదండ్రులు వినియోగించుకోవాలని మాజీ సర్పంచ్, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఇంటి ఉదయ భాస్కర్ అన్నారు. నిడమర్రు శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిబిరంలో చదరంగం, క్యారమ్స్‌తోపాటు నీతి కథలు చదడం పై విద్యార్థులకు ఇంటి చంటి ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తున్నట్లు గ్రాంథాలయ పాలకులు జి.బాలరాజు తెలిపారు.

గ్రామాల్లో జలజీవన్ మిషన్ కేంద్ర బృందం పర్యటన


మాట్లాడుతున్న జలజీవన్ మిషన్ కేంద్ర బృందం పర్యవేక్షణ కమిటీ ప్రతినిధులు అభిషేక్ ఖాన్, సత్యనారాయణ

దెందులూరు: గ్రామాల్లో ప్రజలందరికీ సురక్షితమైన తాగునీరు అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జలజీవన్ మిషన్ ద్వారా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జలజీవన్ మిషన్ కేంద్ర బృందం పర్యవేక్షణ కమిటీ ప్రతినిధులు అభిషేక్‌ఖాన్, సత్యనారాయణ అన్నారు. శుక్రవారం దెందులూరు మండలంలో సోమవరప్పాడు, గోపన్నపాలెం గ్రామ పంచాయతీల్లో పర్యటించారు. గ్రామ సచివాలయాలు, ఇళ్లు, ట్యాప్‌లు, పారిశుద్ధ్యం, వాటర్ ట్యాంకులను పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సోమవరప్పాడు గ్రామ పంచాయతీకి రూ.1.56 కోట్లు, గోపన్నపాలెం గ్రామ పంచాయతీకి రూ.1.60 కోట్ల నిధులు మంజూరు చేశారు. ఈ పథకంలో భాగంగా ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయిని అందజేసి తాగునీరు అందించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసిందన్నారు. తొలుత సోమవరప్పాడు సర్పంచ్ సరిగే నాగరాజు, గోపన్నపాలెం సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరి కుమారి, గ్రామ కార్యదర్శులతో మాట్లాడుతూ తాగునీటి సరఫరాపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రెండు పంచాయతీల్లో ప్రజాప్రతినిధులు చెప్పిన వివరాలు, పారిశుద్ధ్యం అమలు తీరుపట్ల కేంద్ర బృందం సంతృప్తి వ్యక్తం చేసింది. వారి వెంట గ్రామీణ నీటిసరఫరా విభాగం అధికారులు, దెందులూరు మండల పరిషత్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ భీమరాజు, గ్రామ కార్యదర్శులు శ్రీకాంత్, యోహోషువా ఉన్నారు.

నాడు-నేడు పనులు పూర్తి చేయాలి


ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాడు-నేడు పనులు పరిశీలిస్తున్న కలెక్టరు ప్రసన్న వెంకటేష్

పెదపాడు: కళాశాలలు తెరచే నాటికి పెదపాడు జూనియర్ కళాశాలలో నాడు- నేడు పనులు పూర్తి చేయాలని కలెక్టరు ప్రసన్న వెంకటేష్ తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం పెదపాడు జూనియర్ కళాశాలలో నాడు- నేడు పనులను ఆకస్మికంగా పరిశీలించారు. కళాశాలలో నాడు- నేడులో కళాశాల ఆధునీకరణకు రూ.28 లక్షలకు రూ.10లక్షలు నిధులు రావడం జరిగిందని వాటిలో రూ. 7లక్షల 20వేలు ఖర్చు చేసినట్టు తెలిపారు. కళాశాలలో అవసరమైన మరుగుదొడ్లు నిర్మాణం పూర్తయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ జూన్ మాసాంతానికి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అదనపు తరగతి గదులు నిర్మాణానికి వెంటనే అంచనాలు తయారు చేసి పంపాలని ఏఈ సదాశివరావును ఆదేశించారు. కళాశాల కోసం గతంలో నిర్మించిన రేకుల షెడ్డుల మరమ్మతులకు నాడు- నేడులో రీ ఎస్టిమేట్ చేయాలని ఆదేశించారు. మరమ్మతులు పూర్తయిన వెంటనే శిథిలావస్థకు చేరిన పాఠశాల షెడ్డును తొలగించాలని ఆదేశించారు. సిమెంటు, ఇసుక, కొరత లేకుండా ఎప్పటికప్పుడు ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జీ సుబ్రహ్మణ్యేశ్వరరావు, పెదపాడు తహసీల్దార్ జీ విజయ్‌కుమార్‌రాజు, ఏఈ సాయికృష్ణ పాల్గొన్నారు.

సాల్వేషన్ ఆర్మీ కోర్ ఆఫీసర్‌గా మేజర్ రమణయ్య

దెందులూరు: దెందులూరు సాల్వేషన్ ఆర్మీ చర్చి కోర్ ఆఫీసర్లుగా కే.రమణయ్య, సువర్ణ నియమితులయ్యారు. కృష్ణా జిల్లా కాగులపాడు నుంచి బదిలీపై దెందులూరు వచ్చారు. ఇప్పటి వరకు కోర్ ఆఫీసర్‌గా పనిచేసిన మేజర్ వీ.ఏసుదాసు పెదపాడు కోర్ ఆఫీసర్‌గా బదిలీపై వెళ్లారు. శుక్రవారం దెందులూరు సాల్వేషన్ ఆర్మీ సంఘ పెద్దలు, యువత, గృహ సమితి సభ్యులు, సంఘస్తులు, గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు.

ఉంగుటూరు డీటీగా బొడ్డేపల్లి ప్రసాదు

ఉంగుటూరు: ఉంగుటూరు డిప్యూటీ తహసీల్దారుగా బొడ్డేపల్లి ప్రసాదును నియమించారు. భీమడోలు మండలం పాతూరు నుంచి ఇక్కడికి వచ్చారు. ఇప్పటివరకు డీటీగా పనిచేసిన పోతురాజు ఎన్నికల డీటీగా ఇదే మండలంలో నియామకం పొందారు. ఎన్నికల డీటీగా పనిచేసిన కిరణ్మయి పోలవరం మండలం బదిలీ అయ్యారు. సివిల్ సప్లయి డీటీగా పనిచేసిన శేఖర్ దెందులూరు మండలం ఎన్నికల డీటీగా బదిలీ అయ్యారు. రావులపర్రు వీఆర్వో శ్రీనివాసరావు తల్లాపురానికి, భీమడోలు మండలం చల్లచింతలపూడి వీఆర్వో వేణు రావులపర్రు బదిలీ అయ్యారు.

గ్రామాలకు నూతన కార్యదర్శులు

దెందులూరు: గోపన్నపాలెం సచివాలయానికి టీ.స్టానిష్ బాబు నూతన కార్యదర్శిగా నియమితులయ్యారు. వేలేరుపాడు మండలం రేపాకకొమ్ము పంచాయతీ నుంచి బదిలీపై గోపన్నపాలెం వచ్చారు. చింతలపూడి మండలం ఉర్లగూడెం గ్రామ పంచాయతీ నుంచి వీ.గంగాధరరావు పెరుగ్గూడెం గ్రామ పంచాయతీకి కార్యదర్శిగా బదిలీపై వచ్చారు. ఈ మేరకు కలెక్టర్ లిఖితపూర్వక ఆదేశాలు శుక్రవారం జారీ చేశారని దెందులూరు ఎంపీడీఓ ఏబీవీపీ లక్ష్మి తెలిపారు.

కమ్యూనిటీ భవన నిర్మాణానికి స్థల పరిశీలన


రామశింగవరంలో నాయకులతో సమావేశమైన వైఎస్సార్ సీపీ నేత కొఠారు రామచంద్రరావు

పెదవేగి : పెదవేగి మండలం రామసింగవరం పంచాయతీ దుర్గమ్మ కాలనీలో డ్వాక్రా మహిళల కమ్యూనిటీ భవన నిర్మాణానికి కేటాయించిన 4 సెంట్ల పంచాయతీ సీపీ స్థలాన్ని ఏపీ ఆయిల్ ఫెడ్ రైతు కమిటీ మాజీ చైర్మన్ కొఠారు రామచంద్రరావు శుక్రవారం పరిశీలించారు. ఈ స్థలంలో భవన నిర్మాణానికి త్వరగా నిధులు మంజూరుకు కృషి చేస్తానని దుర్గమ్మ కాలనీ వాసులకు కొఠారు హామీ ఇచ్చారు. ముందుగా స్థానిక నాయకులతో సమావేశమై గ్రామంలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మండల వైఎస్సార్ సీపీ నాయకులు మెట్లపల్లి సూర్యచంద్రరావు, పసుమర్తి మహేంద్ర చౌదరి, చింతపల్లి నాగరాజు, సీతాల దాసు, ఆళ్ల బాబీ చౌదరి, ఎస్‌కే మోహిద్దీన్, ఎస్‌కె మాబు, పోతురాజు రాంబాబు పాల్గొన్నారు.

రావులపర్రులో విగ్రహాల ఊరేగింపు

ఉంగుటూరు: రావులపర్రులో మహాలక్ష్మి, కట్లమ్మ అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా రెండోరోజు శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. అమ్మవార్ల విగ్రహాలను గ్రామంలో ఊరేగించారు. హోమాలు, ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పూజలు చేశారు. శనివారం ఉదయం 8గంటలకు విగ్రహాలను ప్రతిష్ఠించేందుకు ఏర్పాట్లు చేశారు.

సరస్వతికి నివాళులు

పెదవేగి : కుటుంబంలో వ్యక్తిని కోల్పోవడం తీర్చలేని బాధ అని ఏపీ ఆయిల్‌ఫెడ్ రైతు కమిటీ మాజీ చైర్మన్ కొఠారు రామచంద్రరావు అన్నారు. రాయన్నపాలెం గొల్లగూడెంలో నంబూరి వెంకటరత్నం భార్య నంబూరి సరస్వతి(93) శుక్రవారం మరణించారు. ఆమె పార్థివ దేహాన్ని సందర్శించిన కొఠారు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వలంటీర్లకు సత్కారం

నిడమర్రు: సంక్షేమ సారథులు గ్రామ వలంటీర్లు అని జెడ్పీటీసీ కోడే కాశి అన్నారు. శుక్రవారం పెదనిండ్రకొలనులో నిర్వహించిన వలంటీర్లకు వందనంలో గ్రామంలోని 37 మంది వలంటీర్లుకు సేవారత్న అవార్డులతో జెడ్పీటీసీ సత్కరించారు. సర్పంచ్ ముగ్గళ్ల యాకోబు, వైస్ ఎంపీపీ బండి విస్సాకు రమణ, నేతలు చినిమిల్లి రాంబాబు, మచ్చా లక్ష్మి, పనస వెంకటలక్ష్మి, నిమ్మల ముత్యం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.